అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు

• ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ కులమత, రాజకీయలకు అతీతంగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పాలసముద్రం పంచాయితీ పరిధిలోని కాటేపల్లి, రాగిమాకులపల్లి, సామలపల్లిలో సర్పంచ్ చిన్నగంగప్పతో కలిసి ఆయన మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామల్లో ప్రతి గడపకు వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు అనేక మోసపూరిత హామీలను ఇచ్చి మోసం చేసినట్లు గుర్తు చేశారు. అప్పట్లో ప్రభుత్వ పథకాలు పేదలకు అందలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు కప్పం కట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతానికిపైగా అమలు చేశారన్నారు. గ్రామ/వార్డు సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు ఇవ్వడంతోపాటు ప్రజల ముంగిట ప్రభుత్వ సేవలు అందిస్తున్నారన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ పనిచేస్తుంటే ప్రతిపక్ష పార్టీ, పచ్చ మీడియా రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నిస్తున్నాయన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఏడీసీసీ బ్యాంకు– 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్‌సాహెబ్, ఏడీసీసీబీ డైరెక్టర్ పాటూరిశంకరరెడ్డి, గోరంట్ల మార్కెట్ అధ్యక్షుడు బూదిలి వేణుగోపాల్‌రెడ్డి , జిల్లా పరిషత్‌కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, మండల అగ్రిబోర్డు సభ్యులు రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్త, నాయకులు గోవిందరెడ్డి, సామలపల్లి రాము, మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప, శ్రీనివాసరరెడ్డి, మైలారప్ప, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బుక్‌లెట్ ఇచ్చి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం 26వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా తదితరులతో కలం ఆజాద్‌నగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగించారు. ప్రతిఇంటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలే పాలకులు, నాయకులే సేవకులుగా పనిచేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల సిఫార్సు ఉండాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో రాగానే పాలనా వ్యవస్థలోనే సమూలమైన మార్పులు చేశారన్నారు. ఇంటి ముంగిటకే పథకాలు అందుతున్నాయన్నారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు రహమత్ వైఎస్సార్‌సీపీ నాయకులు ఖలీల్, చాందు, ఇలియాజ్, సోమశేఖర్‌రెడ్డి, నజీర్, హుమమూన్, సీపీసీ బాషా, ఇమ్రాన్, దాదు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

హిందూపురం: ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. మంగళవారం ఇంజనీరింగ్ డీఈ నీరజా, అధికారులతోపాటు పోచనపల్లిలో పలు వీధులను పరిశీలించారు. రోడ్లు, డ్రైనేజీలు లేక బురదమయంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డు పోచనపల్లి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ తదితర సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కౌన్సిల్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఈకి చైర్‌పర్సన్ సూచించారు. సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో సక్రమంగా సమయపాలన పాటించాలని చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం ఇతర సదుపాయల సరఫరాలో ఫిర్యాదులొస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి, చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సచివాలయం పరిశీలన: పోచనపల్లి



పోచనపల్లిలో డ్రైనేజీని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

వార్డు కౌన్సిలర్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి కూడా వార్డు సచివాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించి కార్యదర్శులు ప్రజాసమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రజాసమస్యల పరిష్కరంలో చొరవ చూపాలని తెలిపారు. తర్వాత హౌసింగ్‌బోర్డులోని పార్కులను పరిశీలించి, అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

హిందూపురం: ప్రజా సమస్యలు పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి, నాయకులు డీటీ, ఎంపీడీఓకు మంగళవారం విన్నవించారు. నాయకులు ఇటీవల పలు గ్రామాల్లో ప్రజలతో మమేకం కార్యక్రమంలో భాగంగా బసవనపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు రోడ్లు, డ్రైనేజీలు, నీటి సమస్యపై తెలియజేశారు. బసవనపల్లిలోని భరత్‌నగర్‌లో నకిలీపట్టా బాధితులతో కలిసి నాయకులు డీటీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరేంద్రకు విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, శివన్న, నారాయణరెడ్డి, రంగనాథ్, గోపాల్, సుబ్బిరెడ్డి, నకిలీ పట్టా బాధితులు నాగరాజు, శ్యామల పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రోడ్డు పనులు పూర్తి చేయాలని వినతి

అమరాపురం: మండల కేంద్రం నుంచి కర్ణాటక బార్డర్ విరుపసముద్రం వరకూ అర్ధంతరంగా ఆగిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలంటూ జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క కోరారు. ఈ మేరకు అనంతపురంలో మంగళవారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మకు ఆమె వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం అమరాపురం నుంచి విరుపసముద్రం వరకూ డబుల్ రోడ్డు పనులను కంట్రాక్టర్ ప్రారంభించారన్నారు. అయితే ఉన్న రోడ్డును తొలగించి అక్కడక్కడ కంకర పరచి రోడ్డు పనులు చేయకుండా




జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మకు వినతి పత్రం ఇస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క

అలాగే వదలి పెట్టారని, దీంతో వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కొల్హాపురి మహాలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

రొళ్ల: మండలంలోని రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవికి మంగళవారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహానికి భక్తులు తీసుకొచ్చిన పట్టువస్త్రాలు, వెండి, బంగారు ఆభరణాలు, పూలతో అలంకరణ చేసి మహామంగళారతి



అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

ఇచ్చారు. ప్రత్యేక పూజ రోజు కావడంతో అమ్మవారిని కొలిచే చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారని దర్శించుకున్నారు. అనంతంర అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సుంకులమ్మ జ్యోతుల ఉత్సవం



విశేష అలంకరణలో సుంకులమ్మదేవి

హిందూపురం: పట్టణంలోని శ్రీకంఠపురంలో వెలసిన సుంకలమ్మదేవి, దుర్గమ్మ, పెద్దమ్మ అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు. ఆకుపూజలు, కుంకుమార్చనలు చేసి పూజలు చేశారు. ఉత్సవ మూర్తులను మేళతాళాలు, డప్పుల వాయిద్యాల నడుమ ఊరేగించారు. అనంతరం శ్రీకంఠపురం, లక్ష్మీపురం, డీఆర్‌కాలనీ తదితర ప్రాంతాల నుంచి మహిళలు తలపై జ్యోతులను ఎత్తుకుని మేళతాళాలతో ఊరేగించారు.

ఆంజనేయులను ఎమ్మెల్సీగా ఎన్నుకోండి

పావగడ: మాజీ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి హెచ్.ఆంజనేయులను ఎమ్మెల్సీగా ఎన్నుకుని మంత్రి పదవి ఇవ్వాలని స్థానిక దళిత నాయకులు కాంగ్రెస్ హై కమాండ్‌ను డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఎస్‌కే భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన దళిత నాయకుల సమావేశంలో స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషానందన్ మాట్లాడుతూ 2013–14 ఎన్నికల్లో డా.పరమేశ్వర్‌కు మంత్రి పదవి అందించిన విధంగా ఈ సారి హొళల్కెరె విధానసభ క్షేత్రంలో ఓటమి పాలైన మాజీ మంత్రి హెచ్.ఆంజనేయులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఎస్ఎస్ నాయకుడు నారాయణప్ప, దుగ్గప్ప, అంజిబాబు, శ్రీనివాస ప్రసాద్, గంగాధర్, మారప్ప, విజయ్ కుమార్, తిమ్మరాజు, నందీశ్, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవార్డులు

హిందూపురం: చిత్రలేఖనం పోటీల్లో పురం విద్యార్థులకు అవార్డులు దక్కాయి. గతేడాది ముంబయిలో నిర్మాణ్ ప్రతిస్తాన్ అజాదీకా అమృత్ మహోత్సవ్ నేషనల్ లెవల్ పోటీలు జరిగాయి. పోటీల్లో ఓంక్రియేషన్ స్కూల్‌ఆఫ్ ఆర్ట్స్ నిర్వాహక శిక్షకులు సరస్వతీ ద్వారాపురం నుంచి ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. ఇందులో హిందూపురానికి చెందిన ఆర్.నిక్షితకు గోల్డ్‌మెడల్, ఆర్.దీనికా, నిక్షితలకు బ్రాంజ్‌మెడల్స్ దక్కాయని నిర్వాహకురాలు సరస్వతి తెలిపారు. జయకృష్ణ, నిశ్చల, ప్రతీక్షా, భవిష్యలు పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

రొద్దం: ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అనంతశక్తి సొసైటీ సీఈఓ లావణ్య అన్నారు. చోళేమర్రి గ్రామంలో అనంతశక్తి సొసైటీ న్యాయ సలహాల కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాలపై అవగాహనతో ఉండాలన్నారు. ఎక్కడైనా మహిళలపై దాడులు, హింస, వేధింపులు జరుగుతుంటే ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గృహహింస, దిశ, మహిళా చట్టాలు, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను మహిళలకు వివరించారు.

పారిశుధ్యం మెరుగుపరచండి

రొళ్ల: గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా వీధులను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుధ్యం కార్మికులు కృషి చేయాలని ఈఓఆర్డీ క్రిష్ణప్ప సూచించారు. మంగళవారం రొళ్లకొండ గ్రామ సమీపాన ఉన్న సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తర్వాత రొళ్ల సచివాలయం–1 సందర్శించి ఈ–సర్వీసెస్‌పై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వృథాగా పడి వేసే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు. అలాగే సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.

వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

అమరాపురం: స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు మారుతి, నరసింహమూర్తిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఇబ్రహీం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక పఠనం , కథలు చదవడం, ఆటలు ఆడించడం తదితర వాటిని చేపట్టారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు

లేపాక్షి: మండలంలోని మానేపల్లి ఎస్సీ కాలనీలో శ్మశాన వాటిక అభివృద్ధికి సర్పంచు నిర్మలమ్మ చర్యలు తీసుకున్నారు. 30 ఏళ్లుగా శ్మశాన వాటిక సరిగాలేక స్థానికులు ఇబ్బంది పడేవారు. గ్రామ ఎస్సీలు సర్పంచు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఆమె జేసీబీతో కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగించి, శుభ్రం చేశారు. మట్టిని తోలించారు.

బంకు తొలగింపు

పెనుకొండ రూరల్: దుద్దేబండ గ్రామంలో గొందిపల్లికి వెళ్లే రహదారి పక్కన రైతు యల్లప్ప భూమిలో ఏర్పాటు చేసిన బంకును రెవెన్యూ, పోలీస్ అధికారులు మంగళవారం తొలగించారు. రైతు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టినట్లు ఆర్ఐ పురుషోత్తం తెలిపారు. ఇదిలా ఉండగా సాయంత్రం రైతు యల్లప్పపై బంకు ఏర్పాటు చేసిన బోయ ఆంజనేయులు, అతడి కుమారులు సాయంత్రం దాడి చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

జేవీకే మెటీరియల్ నాణ్యత పరిశీలన

హిందూపురం టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరంలో అందించనున్న జగనన్న విద్యా కానుక కిట్ల మెటీరియల్‌ను ఎంఈఓ గంగప్ప సోమవారం పరిశీలించారు. స్థానిక ఎంజీఎం పాఠశాలలో నిల్వ ఉంచిన మెటీరియల్‌లోని పుస్తకాలు, నిఘంటువు, యూనిఫారం నాణ్యతను పరిశీలించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభంలోనే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేసున్నట్లు తెలిపారు. ఎంజీఎం పాఠశాల నుంచి అన్ని పాఠశాలలకు మే 30 నుంచి కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, నాడు–నేడు ఇంజనీర్ నౌషాద్‌ఖాన్, ఏపీఎం రామకృష్ణ, సమగ్ర శిక్ష సిబ్బంది, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



యూనిఫారం నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గోరంట్ల: మలసముద్రం పంచాయతీలోని బూదిలివాండ్లపల్లి, జక్కసముద్రంలో బుధవారం ఉదయం 7కు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథగుప్త, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

బస్సు బోల్తా.. పలువురికి గాయాలు

పావగడ: అరసికెర పోలీస్ స్టేషన్ పరిధిలోని బెళ్లబట్టలు గ్రామ రహదారిలో మంగళవారం ఉదయం చోటు చేసుకున్న బస్సు ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా..చిత్రదుర్గం నుంచి తుమకూరుకు వెళ్లే ఓ ప్రైవేట్ బస్సు ముందరి చక్రం పేలడంతో .. అదుపు తప్పి బస్సు రోడ్డు పక్కనే ఉన్న గుంతలోకి పడింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అరసికెర పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డెంగీపై అప్రమత్తత అవసరం



రొద్దంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు, సిబ్బంది



మడకశిర: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మడకశిరరూరల్: ప్రజలకు డెంగీపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మడకశిర/మడకశిర రూరల్: పట్టణంలో మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెనుకొండ డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ మంజువాణి పాల్గొని మాట్లాడుతూ డెంగీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డెంగీ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి పూట దోమ తెరలు వాడాలని కోరారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మంజుల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,హెచ్ఆర్ పాళ్యం గ్రామాల్లో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, డాక్టర్లు నరేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురం: డెంగీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా కృషి చేద్దామని డాక్టర్ మనోహర్ నాయక్ అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరాపురంలో పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తత అవసరం

రొద్దం: డెంగీపై అప్రమత్తత అవసరమని డాక్టర్లు జగదీశ్ బాబు, సోమశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ విజయలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు, సూపర్ వైజర్ గిరినాథ్‌రావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సోమందేపల్లి: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి నరేష్ డెంగీ నిర్మూలనకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రవీంద్ర, పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: ప్రాణాంతక డెంగీ దరిజేరనీయకుండా జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి ప్రజలకు సూచించారు. శ్రీరంగరాజుపల్లిలో మంగళవారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్వరూపరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవాన్ని నిర్వహించారు. సీహెచ్ఓ వన్నప్ప, ఎంఎల్‌పీహెచ్ లక్ష్మీకాంత్, ఆరోగ్య కార్యకర్త పుష్ప, పర్యవేక్షకులు రవీంద్ర, పార్వతమ్మ, వరలక్ష్మి, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

లేపాక్షి: లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది జాతీయ డెంగీ దినోత్సవంపై మంగళవారం ఉదయం ర్యాలీ చేశారు. పీహెచ్‌సీ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు డెంగీబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీహెచ్ఓ హాస్సేన్‌బీ, ఎంపీహెచ్ఈఓ సుబ్రమణ్యం, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు గోవిందప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

సజావుగా జాబ్‌మేళా



ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగులు

పెనుకొండ: పట్టణంలోని సత్యసాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా కార్యక్రమం సజావుగా జరిగింది. జస్ట్ డయల్, బెంగళూరుకు చెందిన అలెక్స్ టెక్నాలజీ నేతృత్వంలో జరిగిన ఇంటర్వ్యూలకు 54 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో ఏడుగురు రూ.2.5 లక్షల నుంచి రూ.3.5 లక్షల సంవత్సర ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిశేషారెడ్డి తెలిపారు. ఇంటర్వ్యూల్లో కంపెనీ డైరెక్టర్లు రఘురాం, అనంత, ఇంటర్వ్యూ కోఆర్డినేటర్ బాబా ఫక్రోద్దీన్, కళాశాల ఏఓ కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ దొంగల చేతివాటం



డీజిల్ అయిపోవడంతో సోమందేపల్లి పెట్రోల్ బంక్ వద్ద డీజిల్ కోసం నిలిపి ఉన్న లారీ

పెనుకొండ: ఆపి ఉన్న వాహనాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు డీజిల్ చోరీ చేస్తుండటంతో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకెళ్లితే.. ఏపీ 03 టీఈ 6579 నంబర్‌గల లారీ ఈ నెల 15న అనంతపురం వైపు నుంచి బెంగళూరుకు బయలుదేరింది. రాత్రి కావడంతో మార్గమధ్యంలో కియా ప్రాంతంలో లారీ పార్క్ చేసిన డ్రైవర్ లారీలోనే నిద్రపోయాడు. దీన్ని అదనుగా చేసుకున్న డీజిల్ దొంగలు డీజిల్ ట్యాంకు తాళం పగులగొట్టి డీజిల్‌ను తస్కరించారు. ఉదయం 5:30 గంటల ప్రాంతంలో నిద్రలేచిన డ్రైవర్ లారీని స్టార్ట్ చేసి బెంగళూరు వైపు వెళ్లబోయాడు. అయితే సోమందేపల్లి సమీపానికి వచ్చిన అనంతరం లారీ నిలిచిపోయింది. డ్రైవర్ అనుమానంతో డీజిల్ ట్యాంక్‌ను పరిశీలించగా అందులో 30 లీటర్లకు పైగా డీజిల్ చోరీ అయినట్లు గుర్తించాడు. డ్రైవర్ సోమందేపల్లి పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుని అక్కడ డీజిల్ వేయించుకుని బెంగళూరుకు వెళ్లాడు. అంతకు ముందు మూడు రోజుల క్రితం ఇదే తరహాలో ఓ పెనుకొండ వై జంక్షన్‌లో లారీలో డీజిల్ చోరీ జరిగింది.

మృతుడి కుటుంబానికి పరామర్శ



షేక్ రాజా అహమ్మద్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: స్థానిక షిర్డీసాయి కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, గోరంట్ల మేజర్ పంచాయితీ వార్డు మెంబర్ అతావుల్లా తండి షేక్ రాజా అహమ్మద్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అతావుల్లా ఇంటి కి చేరుకొని షేక్ రాజా అహమ్మద్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అతావుల్లా కుటుంబసభ్యులను పరామర్శించారు.

'ఫ్యామిలీ డాక్టర్' సేవలు గ్రామీణులకు వరం



వైద్య సేవలను నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన 'వైఎస్సార్ ఫ్యామిలీ డాక్టర్' సేవలు గ్రామీణులకు వరమని ఎంపీపీ కవిత అన్నారు. మంగళవారం హెచ్ఆర్ పాళ్యం గ్రామంలో 104 వైద్య సేవలు, ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్ సేవలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 'ఫ్యామిలీ డాక్టర్' ద్వారా 66 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు, 12 రకాల వ్యాధులకు వైద్య సేవలను గ్రామాల్లో ఇంటి వద్దనే అందిస్తారన్నారు. డాక్టర్లు నరేష్‌కుమార్, వెంకటేశ్వర్లు ప్రజలకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా అధికారి కోదండరామిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవన విధానాలపై నేడు అవగాహన

రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణలో బుధవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో మహిళల జీవన విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సీఓ నాగమణి తెలిపారు. మండల వ్యాప్తంగా ఒక్కో గ్రామం నుంచి ఐదుగురు మహిళలు హాజరు కావాలన్నారు. ముఖ్యంగా యాదవ కమ్యూనిటీ చెందిన మహిళలు అధిక సంఖ్యలో రావాలన్నారు. కార్యక్రమానికి ఆర్డీటీ హెచ్ఆర్‌డీఏ నుంచి ట్రైనర్ ధనలక్ష్మి (అనంతపురం) హాజరవుతారన్నారు.